RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 121 | పేజీలు : 4 | మంగళవారం 3 నవంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు.. ఫేజ్-2కు రూ.150 కోట్లు



భారతీయ విద్యార్థులకు బ్రిటన్ బంపరాఫర్..

- అర్హత ఉంటే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసా
- అర్హత ఉన్న వర్సిటీల విద్యార్థులకు రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసా
- యూనివర్సిటీల నిబంధనల పాటింపు రికార్డు కీలకం
- విద్యార్థుల ఉద్యోగ అవకాశాల ఆధారంగా అర్హత
- చదువు తర్వాత బ్రిటన్‌లో పని అనుభవానికి అవకాశం

యూనివర్సిటీ ఎంపికలో కొత్త ప్రమాణాలు

ఏపీ మున్సిపల్ పోరులో టీడీపీ కూటమి హవా!

కార్పొరేషన్లలోనూ.. మున్సిపాలిటీల్లోనూ ఆధిక్యం

13 కార్పొరేషన్లలో 9 చోట్ల కూటమి ముందంజ

60 మున్సిపాలిటీల్లో ఆధిక్యం.. కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. నవంబర్ 1న జరిగిన పోలింగ్‌కు సంబంధించి మంగళవారం (నవంబర్ 3) ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. తొలి ట్రెండ్స్‌లో అధికార టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు పలుచోట్ల ముందంజలో ఉండగా.. వైఎస్సార్‌సీపీ వెనుకబడినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లలో తొలి ట్రెండ్స్ ప్రకారం టీడీపీ కూటమి 9 చోట్ల ఆధిక్యంలో ఉన్నట్లు సమాచారం. విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు, చిత్తూరు - మిగతా3లో


ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం

- అర్నబ్, మురసు తుఫాన్లపై ఆర్టీజీఎస్‌లో సీఎం మీడియా సమావేశం
- ప్రాణ నష్టం నివారించి, ఆస్తి నష్టం తగ్గించగలిగామన్న చంద్రబాబు
- టెక్నాలజీ సాయంతో 90 శాతం కచ్చితత్వంతో అంచనాలు
- రికార్డు సమయంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ
- సహాయక చర్యల్లో సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని కితాబు



అమరావతి

రాష్ట్రంపై వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుపానులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, టెక్నాలజీని వాడుకుంటూ పక్కా ప్రణాళికతో పనిచేయడం వల్లే ప్రాణనష్టాన్ని నివారించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించిన తీరును ఆయన వివరించారు. తుపాను సహాయక చర్యల్లో భాగంగా రెస్క్యూ, రిలీఫ్, పునరావాసం అనే మూడు కీలక అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామని ఆయన తెలిపారు. "ఈ రెండు తుపానుల గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, గాలుల వేగాన్ని విశ్లేషించుకుంటూ ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు పక్కా సమాచారం అందించగలిగాం. 'అవేర్' వేదిక ద్వారా - మిగతా3లో



భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది


- ఏపీఎస్డీఎంఏ అలర్ట్
- దక్షిణ కోస్తాంధ్రపై మురసు తీవ్ర తుపాను ప్రభావం
- రానున్న 3 గంటల్లో పలు జిల్లాలకు కుండపోత వర్ష సూచన
- ఆకస్మిక వరదలపై లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక
- పొంగిపొర్లే వాగులు దాటవద్దని అధికారుల విజ్ఞప్తి
- క్రమంగా బలహీనపడనున్న తుపాను, రాత్రికి తగ్గునున్న గాలులు

తెలంగాణలో ఇక ఇన్‌స్టంట్ పింఛన్


భర్త మరణిస్తే భార్యకు తక్షణమే ఆర్థిక భరోసా! చేయూత పింఛన్లలో ప్రభుత్వం కీలక మార్పులు వయసును బట్టి వితంతు లేదా వృద్ధాప్య పింఛన్ ఎవరు అర్హులు? ఏయే పత్రాలు కావాలి? ఎక్కడ దరఖాస్తు చేయాలి?

హైదరాబాద్

తెలంగాణలో చేయూత పింఛన్లు పొందుతున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే.. ఆయన భార్యకు మరో పింఛన్ మంజూరు కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అర్హతను బట్టి భార్యకు తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ వెసులుబాటు కేవలం వృద్ధాప్య పింఛన్లకు మాత్రమే పరిమితమైంది. - మిగతా3లో



దమ్మీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు



- అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!
- అమిత్ షా పర్యటనపై మంత్రి అడ్లూరి విమర్శలు
- తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్
- దమ్మీలకు భయపడబోమని వ్యాఖ్య
- ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్

దీపావళి వేళ ధరల దిగి చూపు

పండుగ వేళ సామాన్యులకు ఊరట..

దిగొచ్చిన కూరగాయల ధరలు!

హైదరాబాద్‌లో టమాటా కిలో రూ.29.. విజయవాడలో రూ.39

రైతుబజార్లలో అందుబాటులోకి వచ్చిన చౌక ధరలు

పెరిగిన సరఫరాతో తగ్గుముఖం పట్టిన ధరలు



హైదరాబాద్ / విజయవాడ:

దీపావళి పండుగ వేళ సామాన్యులకు కూరగాయల ధరలు ఊరటనిస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన టమాటా, ఉల్లిపాయల ధరలు ప్రస్తుతం అదుపులోకి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లోని రైతుబజార్లకు కూరగాయల సరఫరా పెరగడంతో ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. దీంతో పండుగ సమయంలో పెరిగే ఇంటి ఖర్చుల భారం కొంత తగ్గనుంది. ఇటీవల ఎల్‌నినో ప్రభావం, కూరగాయలకు పెరిగిన డిమాండ్ కారణంగా మార్కెట్‌లో ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ప్రస్తుతం కొత్త పంట మార్కెట్‌కు చేరుతుండటంతో సరఫరా మెరుగుపడింది. ఫలితంగా టమాటా, ఉల్లిపాయలతో పాటు పలు రకాల కూరగాయలు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. పండుగ సందర్భంగా ప్రత్యేక వంటకాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్న కుటుంబాలకు ఇది కొంత ఊరటనిస్తోంది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి మోడ్రన్ అండ్ మోడల్ రైతుబజార్‌లో నవంబర్ - మిగతా3లో

ముందే వచ్చిన కాలుష్య సంక్షోభం..

దీపావళికి ముందే ఢిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం

300 దాటిన గాలి నాణ్యత సూచీ.. 'వెరీ పూర్' కేటగిరీకి చేరిక

భారత్‌తో పాటు పాకిస్థాన్‌లోని వ్యవసాయ వ్యర్థాల దహనాలే ప్రధాన కారణం

నాసా శాటిలైట్ డేటాతో బహిర్గతమైన వాస్తవాలు

కాలుష్య నియంత్రణకు గ్రాప్-2 చర్యలు అమలు



మంగళవారం 3 నవంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన నాయకులు



మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం. పట్టణం లోని చీపులేటికి చెందిన వైఎస్సార్‌సీపీ బూత్ అధ్యక్షుడు చిన్నప్ప రెడ్డి, 7వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి బీరప్ప వైఎస్సార్‌సీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిసి ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

లేడీస్ టైలర్స్‌తో లేడీ టైగర్..!!

....గోరంట్ల నిషా గార్మెంట్స్ పరిశ్రమలో మహిళా ఉద్యోగులతో మంత్రి సవితమ్మ ముఖాముఖి

.....మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి.

గోరంట్ల నవంబర్ 03 సీమ వార్త.

మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండల కేంద్రం సమీపంలో గుంతపల్లి వద్ద గల నిషా గార్మెంట్స్ పరిశ్రమలను మంత్రి సవితమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను కలిసి వారి యోగక్షేమాలు, పని పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు

ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నామని తెలిపారు. మహిళల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి మద్దతు తెలపాలని మహిళా ఉద్యోగులకు మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







సవిత బ్యాట్ నుంచి....

23 బాల్స్‌కు 23 సిక్స్‌లు..!!

....అభివృద్ధికి పట్టం... పెనుగొండ విజయం.


....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

.....జగన్ కు ప్రజలు మడతపెట్టేశారు.

.....అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు జైకొట్టారు.


....పెనుకొండ మున్సిపాల్టీ మాదిరిగా పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తాం : మంత్రి సవిత.

..... పెనుకొండ భారీ ర్యాలీ గెలిపొందిన చైర్మన్, కౌన్సెలర్లకు మంత్రి సవిత సత్కారం.



పెనుకొండ నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం.

పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి - మిగతా3లో





పల్లె, పట్నం తేడా లేకుండా.....

రిజల్ట్ వన్స్ మోర్ రిపీట్..!!

.... కార్పొరేట్, మున్సిపాలిటీ లతోపాటు జిల్లా, మండల పరిషత్ ఫలితాలు కూటమి వైపే.

.... గోరంట్ల మండలంలోని పలు పల్లెల్లో ఎంపీటీసీలకు అండ గా ప్రచారంలో పాల్గొన్న... నియోజకపర్గ ఇన్చార్జి.

....గంగం పల్లి, కమ్మవారి పల్లి పంచాయతీల్లో...కూటమినేతలతో ర్యాలీలో పాల్గొన్న నరసింహారావు.

.... పాల్గొన్న హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్.

గోరంట్ల నవంబర్ 03 సీమ వార్త సాయంత్రం.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఈ ఎన్నికల్లో ఊరు వాడ పల్లె పట్నం అని తేడా లేకుండా కూటమి అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపిస్తున్నారని అందుకు నిదర్శనమే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలని రేపు జరగబోవు జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ఎన్నికల్లో సైతం కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందారని పెనుగొండ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ నరసింహారావు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కమ్మవారిపల్లి గంగంపల్లి పంచాయతీలో ఆ ప్రాంత కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం
మంగళవారం 3
నవంబర్ 2026

బరిలో పోటీ పడ్డా.... "పచ్చ"ని గీత దాటని "రవి"మోహనుడు.

పార్టీ క్రమశిక్షణకు కట్టుబడ్డ... సీనప్పల్లి రవి ఇంటికి అబ్జర్వర్.

త్యాగానికి రవినే నిదర్శనం అంటూ.... అబ్జర్వర్ నరసింహారావు అభినందనలు.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక జిల్లా పరిషత్ ఎన్నికల్లో గోరంట్ల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆఖరి నిమిషం వరకు గౌలివారిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు , వడ్డెర సంఘ నేత శీనప్పల్లి రవి మోహన్ బరిలో నేనే అభ్యర్థిని అనే విధంగా ఖరారై ఆఖరి నిమిషంలో ఆస్థానాన్ని అధిష్టానం జనసేనకు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే కూటమిలో భాగంగా అధిష్టానం ఆదేశాలను ధిక్కరించలేమని మంత్రి సవితమ్మ పోటీకి సిద్ధమైన రవి మోహన్ ను సద్ది చెప్పిన సంఘటన సైతం చోటుచేసుకుంది. అయితే అలాంటి సందర్భంలో దాదాపుగా చాలామంది మనస్థాపానికి లోనై రెబల్గా పోటీ చేసేందుకు సిద్ధపడతారు. ఆతరణంలో పార్టీ క్రమశిక్షణ తప్పకుండా గీత దాటి వెళ్లకుండా రాజీ పడిన నేపథ్యంలో మంగళవారం పెనుగొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గంగిశెట్టి నరసింహారావు రవి మోహన్ ను అభినందించేందుకు ఏకంగా మారుమూల ప్రాంతమైన శీనప్పల్లి లోని రవి ఇంటికెళ్లి అభినందించడం విశేషం. పార్టీ క్రమశిక్షణ లోబడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అలాంటి వారికి భవిష్యత్తులో ఎన్నో సువర్ణ అవకాశాలు లభిస్తాయని నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అబ్జర్వర్ నరసింహారావు రవికి సూచించారు. ఈ కార్యక్రమంలో హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, టిడిపి నాయకులు వడ్డెర సంఘ నేతలు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి పలువురి టిడిపిలో చేరిక



ఓబులదేవరచెరువు (అక్టోబర్3)సీమవార్త సాయంకాలం: ఓడి చెరువు మండలంలోని జర్రికుంటపల్లికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.మాజీ జెడ్పిటిసి,ప్రస్తుత ఎంపీటీసీ అభ్యర్థులు ఓబుల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి నాయకులు బుద్దల గోపీనాథ్ రెడ్డిల అధ్యక్షతన తిప్పేపల్లి గ్రామపంచాయతీ జరికుంటపల్లి చెందిన ఏం ఆదినారాయణ, మల్లెల రవి,వి.గంగాద్రి, కే.నర్సింహులు,అస్లాం భాష లు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సతీష్ నారాయణస్వామి హరిబాబు మహేశ్వర్ రెడ్డి ఉత్తప్ప వెంకటరమణ సహకార సంఘం అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఓబుల్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు.ప్రస్తుతం పార్టీలో చేరిన వారు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు,ప్రజా సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

దీపావళి వేళ ధరల దిగి చూపు..

-మొదటిపేజీ తరువాయి

3న కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. కిలో టమాటా రూ. 29, వంకాయ రూ. 18, బెండకాయ రూ. 45, పచ్చిమిర్చి రూ. 45, బజ్జిమిర్చి రూ. 60, కాకరకాయ రూ. 35, బీరకాయ రూ. 35, క్యాబేజీ రూ. 13, బీన్స్ రూ. 55, క్యారెట్ రూ. 43, కాలీఫ్లవర్ రూ. 25, దొండకాయ రూ. 23, చిక్కుడుకాయ రూ. 45, గోరుచిక్కుడు రూ. 35, బీట్‌రూట్ రూ. 19గా ఉన్నాయి.

అలాగే క్యాప్సికం రూ. 45, బంగాళాదుంప రూ. 19, కీరదోస రూ. 23 నుంచి రూ. 35, దోసకాయ రూ. 18, సొరకాయ రూ. 20, పొట్లకాయ రూ. 22, కంద రూ. 35, ఉల్లికాడలు రూ. 55, ఉల్లిగడ్డ రూ. 40 పలుకుతున్నాయి. చామగడ్డ రూ. 35, చిలగడదుంప రూ. 35, గుమ్మడికాయ రూ. 25, నిమ్మకాయలు డజను రూ. 50-60కు లభిస్తున్నాయి.

ఇతర సరుకుల్లో పుట్టగొడుగులు (200 గ్రాములు) రూ. 50, పాత అల్లం రూ. 180, కొత్త అల్లం రూ. 120, వెల్లుల్లి రూ. 260, ఎండుమిర్చి రూ. 280, చింతపండు రూ. 160, పండుమిర్చి రూ. 80, ఉసిరి రూ. 45, కరివేపాకు రూ. 80గా ఉన్నాయి.



విజయవాడలో నేటి ధరలివే!

విజయవాడ రైతుబజార్లలోనూ పలు కూరగాయలు అందుబాటు ధరల్లోనే లభిస్తున్నాయి. కిలో టమాటా రూ. 39, బెండకాయ రూ. 24, పచ్చిమిర్చి రూ. 34, కాకరకాయ రూ. 34, క్యాబేజీ రూ. 24, క్యారెట్ రూ. 45, దొండకాయ రూ. 24, బంగాళాదుంప రూ. 25, ఉల్లిపాయలు రూ. 39గా ఉన్నాయి.

ఇక గోరుచిక్కుళ్లు రూ. 32, దోసకాయ రూ. 20, చామదుంప రూ. 34, అల్లం రూ. 76, కంద రూ. 34, బీట్‌రూట్ రూ. 36, కీరదోస రూ. 46, బీన్స్ రూ. 105, క్యాప్సికం రూ. 60, చింతకాయలు రూ. 100 చొప్పున విక్రయిస్తున్నారు.

మొత్తంగా పండుగకు ముందు కూరగాయల ధరలు తగ్గుముఖం పట్టడం సామాన్యులకు ఊరటనిస్తోంది. అయితే ప్రాంతాన్ని బట్టి, రైతుబజార్‌ను బట్టి ధరల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

హిందూపురం 16వ వార్డులో బీజేపీ అభ్యర్థి పసుపులేటి లావణ్య పార్థసారథి ఘన విజయం

....విజయోత్సవాలతో హోరెత్తిన వార్డు.. అభ్యర్థి దంపతులకు ఘన సన్మానం



లేపాక్షి నవంబర్ 3 సీమ వార్త: సాయంత్రం. హిందూపురం పట్టణం లోని 16వ వార్డులో బీజేపీ అభ్యర్థి పసుపులేటి లావణ్య పార్థసారథి ఘన విజయం సాధించడంతో వార్డు పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. తమ మద్దతుతో అభ్యర్థిని గెలిపించుకున్న ఆనందంలో స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపులేటి లావణ్య పార్థసారథి దంపతులకు వార్డు ప్రజలు ప్రత్యేక గౌరవం కల్పించారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. బాణసంచా, నినాదాలు, ఆనందోత్సాహాల మధ్య విజయ సంబరాలు అట్టహాసంగా సాగాయి. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ.. తమ ప్రాంతానికి చెందిన అభ్యర్థిని తామంతా ఐక్యంగా మద్దతు తెలిపి గెలిపించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పసుపులేటి లావణ్య పార్థసారథి మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసి ఆదరించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ విజయోత్సవాల్లో వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

తెలంగాణలో ఇక ఇన్‌స్టంట్ పింఛన్..

-మొదటిపేజీ తరువాయి

తాజాగా దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, హెచ్ఐవీ బాధితులు, ఫైలేరియా బాధితులు తదితర చేయూత పింఛన్ కేటగిరీలకు కూడా ఈ విధానాన్ని విస్తరించారు. దీంతో పింఛనుదారుడిని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తగ్గనున్నాయి.

ఎవరు అర్హులు?

చేయూత పింఛన్ పొందుతున్న భర్త మరణించినప్పుడు ఆయన భార్యకు వయసును బట్టి పింఛన్ కేటాయిస్తారు.

57 ఏళ్లలోపు ఉంటే: వితంతు పింఛన్ కింద ఆర్థిక సహాయం.

57 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే: వృద్ధాప్య పింఛన్ కింద ఆర్థిక సహాయం.

అంటే గతంలో భర్త ఏ కేటగిరీలో పింఛన్ పొందుతున్నారనే దానితో సంబంధం లేకుండా, తాజా ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన భార్యకు పింఛన్ అందించే అవకాశం కల్పించారు.

ఏయే పత్రాలు కావాలి?

దరఖాస్తు చేసుకునే సమయంలో కింది పత్రాల జిరాక్స్ ప్రతులను సమర్పించాలి.

భార్య ఆధార్ కార్డు.

భార్య బ్యాంకు పాస్‌బుక్.

మరణించిన భర్త ఆధార్ కార్డు.

భర్త మరణ ధ్రువీకరణ పత్రం.

ఎక్కడ దరఖాస్తు చేయాలి?

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తమ గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో నివసించే వారు సంబంధిత బిల్ కలెక్టర్‌ను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించాలి.

మహిళలకు తక్షణ ఆర్థిక భరోసా

భర్త మరణంతో కుటుంబానికి అండగా నిలిచే ఆదాయ వనరు కోల్పోయిన మహిళలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది. పింఛన్ మంజూరులో జాప్యం తగ్గడంతోపాటు అర్హులైన మహిళలకు త్వరగా ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయం అమలుతో చేయూత పింఛన్ పొందుతున్న కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో జనసేన లోకి.... వైఎస్సార్‌సీపీ ముఖ్య శ్రేణులు.

చిలమత్తూరు నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. చిలమత్తూరు మండలంలో జనసేన పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నవీన్ నిశ్చల్ చేతులు మీదుగా చిలమత్తూర్ మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ మరియు ఎల్ఐసి రమణ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు.





వెంకటాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కొత్త చామలపల్లి గ్రామానికి చెందిన బావ్ రెడ్డి, కోడూరు పంచాయతీ కే వడ్డిపల్లి గ్రామానికి చెందిన శివప్ప ,యాగ్నిశెట్టిపల్లి గ్రామానికి చెందిన 10 మంది నాయకులు, కార్యకర్తలు, భూమయ్యగారిపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలతో చిలమత్తూరు మండలంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయిలో పార్టీని మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిపై పోలీసుల ఉక్కుపాదం మోపాలి

రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలి



చెన్నేకొత్తపల్లి నవంబర్ 03 (సీమ వార్త) : సాయంత్రం. జడ్ .పి.టీ సి అలాగే ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 5 న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని చెన్నేకొత్తపల్లి మండల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో ఒక మండల జడ్ పి టీ సి స్థానానికి అలాగే 13 ఎంపీటీసీ స్థానాలకు గాను టీడీపీ కి చెందిన వారు 5 ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవం తో కైవసం చేసుకున్నారు.ఏకగ్రీవం అయిన ఎంపీటీసీ స్థానాలు బసంపల్లి ఎంపీటీసీ గా మద్దిలేటి రమణ,చెన్నేకొత్తపల్లి రెండవ ఎంపీటీసీ నాగరాజు, మేడాపురం ఒకటవ ఎంపీటీసీ పసల లక్ష్మీకాంత, నాగసాముద్రం ఎంపీటీసీ దండు ఓబులేసు, వెంకటంపల్లి ఎంపీటీసీ వై.అరుణ లు నామినేషన్ల ఉపసంహరణ రోజు ఏకగ్రీవం అయ్యారని మండల రిటర్నింగ్ అధికారి సి సూర్యనారాయణ తెలియ చేసిన విషయం తెలిసినదే. ఈ నెల 5 న ఒక జడ్ పి టీ సి అలాగే 8 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల పోలింగ్ రోజు అలాగే ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా సరే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని చెన్నేకొత్తపల్లి మండల ప్రజలు కోరుతున్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునే వాతావరణాన్ని అధికారులు కల్పించాలి.అలాగే ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడడం, ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదు అంటూ మండల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మండల ప్రజలు కోరుతున్నారు. కులం, మతం, డబ్బు, మద్యం, రాజకీయ పలుకుబడితో కాకుండా ప్రజల అభీష్టం మేరకు ఎన్నికలు జరపించాల్సిన భాధ్యత సంబంధిత ఎన్నికల అధికారులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారుల మీద వుంటుందని వీటితో పాటు మీడియా వ్యవస్థ మీద కూడా వుంటుందని మండల ప్రజలు ఆయా గ్రామాలలో చర్చించి కుంటున్నారు.ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులు కల్పించాలని, ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాది. అలాంటి ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావులేకుండా పోలీసు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం లభిస్తుందని చెన్నేకొత్తపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మరో వాణిజ్య నౌకపై దాడి.. భారతీయుడి మృతి.. వెంటనే దాడులు ఆపాలన్న భారత్

ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి

14 మంది సిబ్బందిలో ఒకరి మృతి

13 మందిని రక్షించిన ఒమన్ కోస్ట్‌గార్డ్

మృతుడు గుజరాత్‌కు చెందిన గంధర్ అజీజ్

వాణిజ్య నౌకలపై దాడులు ఆపాలని భారత్ పిలుపు

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఓ నావికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే సామాన్య నావికులపై దాడులు వెంటనే ఆపాలని మరోసారి స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరింది. భారత జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంఎస్‌వీ అల్ జుసుఫీ' అనే నౌక సోమవారం ఒమన్ తీరంలో లిమా ప్రాంతం సమీపంలో ప్రయాణిస్తుండగా దాడికి గురైంది. నౌకలో మొత్తం 14 మంది భారతీయులు ఉన్నారు. వారిలో 13 మందిని సురక్షితంగా రక్షించారు. మరో నావికుడు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని గుజరాత్‌కు చెందిన గంధర్ నహీమ్ అజీజ్‌గా గుర్తించారు. నౌకను గుర్తుతెలియని వైమానిక వస్తువు ఢీకొట్టినట్లు కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. అయితే దాడికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ప్రాణాలతో బయటపడిన 13 మంది నావికులకు అవసరమైన సహాయం అందిస్తోంది. వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మృతుడి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఒమన్ తీరంలో జరిగిన తాజా ఘటనతో అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో నౌకల భద్రతపై ఆందోళనలు పెరిగాయి. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి పరిసరాల్లో వాణిజ్య నౌకలపై దాడులు ఎక్కువవుతున్నాయి. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు 120కి పైగా వాణిజ్య నౌకలు దాడులకు గురైనట్లు అంతర్జాతీయ సముద్ర సంస్థ, యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ గణాంకాలను ఉటంకిస్తూ నివేదికలు వెల్లడించాయి. అక్టోబర్‌లోనే 29 నౌకలపై దాడులు జరిగినట్లు సమాచారం. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే నావికులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళనకరమని భారత్ పేర్కొంది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలు, వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకూడదని స్పష్టం చేసింది. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలు జరగాలని కోరింది. సముద్ర మార్గాల్లో శాంతి, భద్రత పునరుద్ధరణకు అన్ని దేశాలు కృషి చేయాలని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం

-మొదటిపేజీ తరువాయి

విశ్లేషించుకుని, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నాం. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ వంటి అంశాలను 90 శాతం కచ్చితత్వంతో అంచనా వేశాం. ఈ అంచనాలను క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చి చూసినప్పుడు మా విశ్లేషణ నిజమని తేలింది" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ముందస్తు అంచనాల వల్లే ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సిబ్బందిని, అవసరమైన పరికరాలను మోహరించగలిగామని ఆయన చెప్పారు. అధికార యంత్రాంగాన్ని ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కదిలించి, పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే

సీమ వార్త సాయంకాలం

మంగళవారం 3
నవంబర్ 2026

జగనన్న సంక్షేమాలు రావాలంటే...
ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలి.





మందలపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణికి మద్దతుగా ముమ్మర ప్రచారం.

వైసీపీ నేత గిరిధర్ రెడ్డి, ముసలి రెడ్డి, శశికాంత్ రెడ్డి, ఎంసీ నరసింహులు, రాజారెడ్డి, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

పాల్గొన్న... జడ్పిటిసి అభ్యర్థి అరిఫా, మాజీ జెడ్పిటిసి పాలే జయరాం నాయక్.

గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం స్థానిక సార్వత్రిక ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా మందలపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజాదరణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి భర్త గిరిధర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ముసలిరెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, శశికాంత్ రెడ్డి, ఎంసీ నరసింహులు, రాజారెడ్డి, రవీందర్ రెడ్డ తదితరుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మంగళపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా వైసీపీ మండల జడ్పిటిసి అభ్యర్థి ఆరిఫా అక్కడ చేరుకొని ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకున్నారు.ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ లభిస్తుందని పార్టీ శ్రేణులు భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, కరావులపల్లి శంకర్ రెడ్డి, మందలపల్లి నరసింహులు, వెంకట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో టీడీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం.

....జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.





లేపాక్షి నవంబర్ 3 సీమ వార్త సాయంకాలం : లేపాక్షి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. జడ్పీటీసీ అభ్యర్థి ఎం. చంద్రకళ ఆనంద్ కుమార్, ఎంపీటీసీ అభ్యర్థులు రవికుమార్, పుష్పలత, జ్యోతి, డిష్ మంజు, గంగరత్నమ్మ తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థులు ఓటర్లను కోరారు. ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు. పలుచోట్ల అభ్యర్థులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ ఆత్మీయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.

46వ వార్డులో బీజేపీ అభ్యర్థి జింకా భారతి విజయభేరి

987 ఓట్ల భారీ మెజారిటీతో కౌన్సిలర్ గా ఎన్నిక

ధర్మవరం రూరల్ నవంబర్ 3 సీమ వార్త సాయంకాలం: ధర్మవరం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసింది. పట్టణంలోని 46 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన బిజెపి ప్రతినిధి శ్రీమతి జింక భారతి 987 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో రౌండ్ రౌండ్ కి స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ ఆమె తన ప్రత్యర్థి పై భారీ విజయాన్ని నమోదు చేశారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన వెంటనే బిజెపి నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రిటర్నింగ్ అధికారి చేతులమీదుగా జింకా భారతి గెలుపు పత్రాన్ని అందుకున్నారు. కొత్తపేట ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తూ ప్రజలకు మిఠాయిలు పంచి పెడుతూ సంబరాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.ఈ విజయానంతరం జింక భారతి మరియు జింక చంద్రశేఖర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ఓటర్లకు రాత్రింబవళ్లు శ్రమించిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఉన్న డ్రైనేజీ త్రాగునీరు రోడ్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ 46వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి మోర్చా పట్టణ అధ్యక్షులు మహేశ్ ప్రజాపతి, రామకృష్ణ, ఈశ్వర్ నాయక్, వెంకటేష్ పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కోట లో...లక్ష్మీదేవి నే విజేతగా కూటమి ప్రచారం.

కమ్మవారిపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి గెలుపే లక్ష్యంగా ప్రచారం.

ప్రచారంలో పాల్గొన్న పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు.

మాది సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, నరేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని కోట కమ్మవారి పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆ ఎంపీటీసీ పరిధిలోని ఎర్రయ్య గారి పల్లి, చుండూరు వాండ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెనుగొండ నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ నేపథ్యంలో కమ్మవారిపల్లి ఎంపీటీసీ పరిశీలకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పార్టీ మండల నాయకులు పచ్చ అశోక్, చుండూరు నరేంద్ర రాయల్,కురుబ మహేంద్ర, కమ్మవారి పల్లి పట్టాభి, శేఖర్ తదితరుల నిమిత్తంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల వివరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలు, చిన్న రాయల్, ఎముకలబుట్లపల్లి శ్రీనివాసులు, కుమార్, డ్రైవర్ బాలు, మాజీ వార్డ్ మెంబర్ మహేంద్ర, చాకలి శ్రీనివాసులు, అభి తదితరులు పాల్గొన్నారు.

మందలపల్లికి...

సావిత్రమ్మే సరైన వ్యక్తి గెలిపించుకుందాం

కరావులపల్లి లో టిడిపి సీనియర్ నేత కన్నా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని మండల పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి సావిత్రమ్మ మనకు సరైన వ్యక్తి అంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు స్థానిక పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి భర్త పార్టీ సీనియర్ నాయకులు డీలర్ కన్నా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కరావులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం మాజీ వైస్ ఎంపీపీ చింతా భాస్కర్ రెడ్డి, మందలపల్లి ప్రభాకర, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జగదీష్ నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి జనసేన అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి మరింత వేగం అవుతుందని ఓట్ల కోసం మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోకూడదని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, జనార్దన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఖాజాపురం కృష్ణ, డీలర్ సీనా నాయక్, రామస్వామి నాయక్, కిరణ్ నాయక్, వెంకట్ రెడ్డి, చంద్ర, వెంకటరాముడు, నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లె, పట్నం తేడా లేకుండా.....
రిజల్ట్ వన్స్ మోర్ రిపీట్..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రచారంలో నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయనతోపాటు రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, టిడిపి మండల సీనియర్ నాయకులు, కమ్మవారిపల్లి ఎంపీటీసీ పరిశీలకులు నిమ్మల శ్రీధర్, మండల జనసేన జడ్పిటిసి అభ్యర్థి భర్త అనిల్ కుమార్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,పచ్చా అశోక్,చుండూరు నరేంద్ర రాయల్, డాన్స్ బాలాజీ, గంగంపల్లి యువ నాయకుడు సుభహన్, రుద్ర, పూల గంగాధర్, తుకారం, నరసింహులు, రామస్వామి, తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగంపల్లి పంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డిపల్లి బీసీ కాలనీలో జరిగిన ప్రచారంలో అబ్జర్వర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ఎంపిటిసి సైకిల్ గుర్తుకు మండల జడ్పిటిసి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ విజయోత్సవ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శంకర్ రెడ్డి, చిన్న రాయల్, మంచాల చంద్రశేఖర్ నాయుడు, బిజెపి శంకర, తదితరులు పాల్గొన్నారు.

సవిత బ్యాట్ నుంచి.... 23 బాల్స్ కు 23 సిక్స్ లు..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

గెలిచిన అభ్యర్థులకు సత్కారం

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, వార్డు కౌన్సిలర్లతో ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తిని, వార్డు కౌన్సిలర్లను అభినందిస్తూ మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

విజయం దిశగా విజయలక్ష్మి.

గౌని వారి పల్లెలో టిడిపి ఎంపిటిసి విజయలక్ష్మి వెంట జనమే జనం.

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టిడిపి సీనియర్ నేత గోరంట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బోయ తిరుపాల్ భార్య విజయలక్ష్మి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి జనం జేజేలు పలుకుతూ ఆమెకు మద్దతుగా నిలుస్తుండడంతో అత్యధిక మెజారిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గౌని వారి పల్లి గ్రామంలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి విజయలక్ష్మి భర్త తిరుపాల్ తో పాటు బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు రోహిత్ తదితరుల నేతృతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలివేలమ్మ కే అత్యధిక మెజార్టీ సాధిస్తాం.

గోరంట్ల 3 వ టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మ గెలుపుకై కూటమి కృషి.

టిడిపి నేత ఈశ్వర ఆధ్వర్యంలో పరిశీలకులు నిమ్మల శ్రీధర్ నేతృతంలో ఇంటింటి ప్రచారం.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జాల అలివేలమ్మ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామంటూ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు కూటమి నాయకులు. టిడిపి అభ్యర్థి అలివేలమ్మ భర్త ఈశ్వర ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లులు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జనసేన పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీ, హరిజనవాడ, ఎండల బండ వీధి తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారానికి ప్రజాదరణ లభిస్తుంది. ఎన్నికల ప్రచార శైలిని ఆ ప్రాంత పరిశీలకులు నిమ్మల శ్రీధర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు రమణ, శంకరప్ప, మేకల జయరాం, మాజీ వార్డ్ మెంబర్ నిమ్మల కృష్ణమూర్తి, డీలర్ రమేష్, మల్లేష్, దాదు, ఈశ్వర, డీలర్ త్యాగరాజు, కడప రామాంజి, కురుబ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881